## 6

*రూపాంతరపు జీవితం*
*వ్యక్తిగత త్యాగంతోకూడిన*
*జీవితమైయుంటుంది*

# నిన్ను నీవు యిచ్చివేసికొనుట ఎట్లు

## (రోమా 12)

రోమా 1-11లో, రక్షణ మార్గాన్ని పౌలు క్రమబద్ధంగా వివరించి, ఆయన సంకల్పం దేవుడు ఇశ్రాయేలీయులతో చేసిన వాగ్దానాలతో ఎలా సమాధానపరచవచ్చో చూపుతున్నాడు. ఈ అధ్యాయాలు క్రైస్తవ భక్తి సిద్ధాంతాన్ని నొక్కి చెప్పుతున్నాయి. అధ్యాయం 12లో ఆరంభించి, సిద్ధాంతపరమైన దానినుండి అభ్యాస సంబంధమైన దాన్ని నొక్కి చెప్పుతున్నాడు. "నాకును నేను జీవించే విధానానికిని యిది కలిగించే వ్యత్యాసమేమి?" అనే ప్రశ్నకు జవాబివ్వ తలపెట్టినట్టున్నాడు. ఈ ప్రశ్నకు జవాబు 12-16లో కన్పిస్తుంది. ముందుగా కనుగొన్న సిద్ధాంత సత్యాలకు అభ్యాస సంబంధమైన వర్తింపును అతడు యిక్కడ నొక్కిచెప్పుతున్నాడు.

ఈ అభ్యాస సంబంధమైన భాగాన్ని పౌలు ఈ క్రింది మాటలతో ప్రారంభించడం గమనార్హం: "కాబట్టి సహోదరులారా, పరిశుద్ధమును దేవునికి అనుకూలమైన సజీవయాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడని దేవుని వాత్సల్యమును బట్టి మిమ్మును బతిమాలుకొనుచున్నాను. ఇట్టి సేవ మీకు యుక్తమైనది" (రోమా12:1).

ఈ వచనాన్ని ఆలోచించు: (1) పౌలు మనకు "అప్పీల్" చేస్తున్నాడు గమనించు. ఆజ్ఞాపించడానికి పౌలుకు అధికారముంది, కాని అతడు బతిమాలి కోరుకున్నాడు. ఆజ్ఞకంటెను బతిమాలడమే వాంఛించిన హృదయ పూర్వకమైన సమర్పణను ప్రోత్సాహించే అవకాశం బహు ఎక్కువగా ఉంటుందని కాబోలు. (2) అతని బతిమాలడం దేవుని వాత్సల్యం మీద ఆధారపడియుంది. దేవుడు మనకు కనికరమును చూపినందున, మనం ఆయన కార్యముకు సమర్పించుకున్నవారమై యుండవలసింది. (3) మనము మన దేహాలను దేవునికి సమర్పించవలసినదిగా అతడు బతిమాలుతున్నాడు; మనమేమైయున్నాం మనకు కలిగియున్నదేమి అదంతా యిందులో చేర్చబడింది. (4) మనము మన దేహాలను "సజీవ యాగముగా" సమర్పించుకొనవలసియుండును. వాస్తవంగా యిది "మృతతుల్యమైన" బలులతో లేక జంతు బలులతో తారతమ్యం చూపనుద్దేశించినట్టుంది. దేవునికి సమర్పించడానికి కొన్ని జంతువులను బలిపీఠంమీద అర్పించేదానికంటెను, దేవునికి తాను తెచ్చే బలిగా క్రైస్తవుడు తానే బలిపీఠంపై దుముకుమని కోరబడ్డాడు! (5) మన

బలి “పరిశుద్ధమును” “దేవునికి అంగీకారమునైయుండాలి.” “పరిశుద్ధమంటే,” దేవుని పనికొరకు వేరుచేయబడినదైయుండాలి. “దేవునికి అంగీకారమంటే,” దేవుని ఆదేశాలను వెంబడించునదై యుండాలని సూచింపబడింది. (6) ఆలాటి బలి సమర్పించడం “ఆత్మసంబంధమైన మన ఆరాధనను” సమర్పించుటయౌతుంది (RSV), లేక మన “యుక్తమైన సేవయైయున్నది” (KJV). ఇతర తర్జుమాలలో “ఆత్మసంబంధమైన సేవ” (ASV), “ఆరాధనయొక్క ఆత్మ సంబంధమైన సేవ” (NASB), “వివేకముగల ఆరాధనా క్రియయైయున్నది” (Phillips). మనలను మనమే బలిగా అర్పించుకొనుట, వివేకముతో కూడినది అది అవివేకమయ్యింది కాదు లేక కేవలం ఉద్వేగంతో కూడింది కాదు.

రోమా 12–16లోని మిగిలిన ఉపదేశం “మీ శరీరములను సజీవయాగముగా సమర్పించుకొనుడి” అనేదానికి అవసరమైనట్టు కోరబడిన ఉపోద్ఘాతంగా దీన్ని చేయగోరతాం. క్రైస్తవ జీవితం ఎలా జీవించాలో మనం అర్థం చేసికొనడానికి ప్రయత్నిస్తుండగా, ఈ ఆజ్ఞకు ప్రాధాన్యత యివ్వవలసి యుంటుంది: *అన్నిటికిపైన నిన్ను నీవే యిచ్చివేసికోవలసియుంటుంది!* నీవు దానిని ఎలా చేయగలవు? నిన్ను నీవు యిచ్చివేసికొనడమంటే ఏమో రోమా 12 సూచిస్తుంది.

## నిన్ను నీవు యిచ్చి వేసికొనడమంటే నిన్ను నీవు లోకానికి అప్పగించుకోవు (రోమా 12:2)

రోమా 12:2 యిలా అంటుంది: “మీరు ఈలోక మర్యాదను అనుసరింపక, ఉత్తమమును, అనుకూలమును, సంపూర్ణమునై యున్న దేవుని చిత్తమేదో తెలిసికొనునట్లు మీ మనస్సు మారి నూతనమగుటవలన రూపాంతరము పొందుడి” (యాకోబు 1:27; 1 యోహాను 2:15లతో పోల్చి చూడు). మనము ఈలోక మర్యాదను అనుసరించడం క్రీస్తు యిష్టపడరు – మరొక తర్జుమా “లోకము నిన్ను తన నమూనాలోనికి ఒత్తనియ్యకు” అని అంటుంది. లోకానికి మనం భిన్నంగా ఉండునట్లు రూపాంతరం చెందుడని ఆయన మనలను కోరుతున్నారు.

థెర్మోస్టాట్‌తో ఉన్న థర్మోమీటరును పోల్చడంవలన “రూపాంతరము” దానికి భిన్నంగా “అనుగుణంగా”నుండు అనే భావాలను ఒకతను ఉదహరించాడు. థెర్మోమీటర్ కేవలం ఉష్ణోగ్రతను కొలుస్తుంది. మనం జాగ్రత్తగా ఉండకపోతే, మనం క్రైస్తవులుగా ఉండడం యిలాగే ఉంటుంది. మనం లోకంయొక్క కొలపరిమాణంగా ఉంటాం, మనలను ప్రజలకు నైతిక ప్రమాణాల మాదిరిగా తలంచుతారు. దీనికి బదులు మనం థెర్మోస్టాట్‌లా ఉండాలి. అది తన చుట్టునున్న ఉష్ణోగ్రతను కొలవడం మాత్రమేగాక అది దాన్ని కంట్రోల్ చేస్తుంది. మనం లోకంయొక్క ఆత్మసంబంధమైన ఉష్ణోగ్రతను కేవలం ప్రదర్శించువారమై యుండకూడదు; మనం దాన్ని వశపరచుకోవాలి – ప్రత్యేకించి “మనచుట్టునున్న వాతావరణాన్ని” – “లోకానికి వెలుగైయుండడం” వలనను “లోకమునకు ఉప్పైయుండడం” వలనను స్వాధీనపరచుకోవాలి.

మనం వ్యత్యాసమైన వారమైయుండవలసి యుండగా, కేవలం వ్యత్యాసంగా ఉండి

నంతలోనే సద్గుణమేమియు ఉండదు. ఇతరులు ద్వారాలగుండా యిండ్లలో ప్రవేశిస్తారు గనుక మనం కిటికీలలోగుండా ప్రవేశించాలని గాని, యితరులు కాంతిగల బట్టలను ధరిస్తారు గనుక మనం నల్లటి బట్టలు ధరించాలని దానికి భావం కాదు. దానికి బదులు, మనం దేవుని చిత్తం జరిగించ ప్రయత్నించే వారము గనుకను, యితరులు అలాచేయరు గనుకను మనం వేరైన వారమైయుంటాం.

ఏ విధంగా మనం వేరుగా ఉంటాం? "మీ మనస్సులు మారి" రూపాంతరము పొందవలసి యుంటుంది. మన మనస్సులు యిందులో చిక్కుపెట్టబడ్డాయి. క్రైస్తవ్యం బుర్రలేనిదిగాదు (మెదడులేనిది కాదు). క్రైస్తవ్యానికి ఉద్వేగ్నపు పరిమాణం కూడా ఉంది, అయితే క్రైస్తవ్యమంతా అదే కాదు. మన మనస్సులు మారడంవలన ఏమికావాలని దేవుడు కోరుతున్నాడో ఆ విధంగా మనం మార్పు చెందుతాం.

ఈ రూపాంతరము యొక్క ఫలితం "ఉత్తమమును అనుకూలమును సంపూర్ణమునైయున్న దేవుని చిత్తమేదో పరిశీలించి" తెలిసికొంటాం. "Prove" అంటే "పరీక్షించి," లేక "అనుభవంవలన ఎరగడం." మన మనస్సులు నూతనమైనప్పుడు, మనకొరకైన ఉత్తమమును, అనుకూలమును, సంపూర్ణమునైయున్న దేవుని చిత్తమేదో మనం తెలిసికోగలం.

## నిన్ను నీవు యిచ్చుకొనడమంటే, దేవుని సేవకు నీ తలాంతులను యివ్వడం (రోమా 12:3-8)

రోమా 12:3-8లో మనం దేవుని వరములను ఉపయోగించడాన్ని గూర్చి పౌలు డీల్ చేస్తాడు. మన వరములను గూర్చి శ్రద్ధగాను సరిగ్గాను ఎరుగవలసిన అవసరమున్నట్టు ఈ లేఖనము ఉపదేశిస్తుంది. పౌలు యిలా అంటున్నాడు: "తన్నుతాను ఎంచుకొనతగినదానికంటె ఎక్కువగా ఎంచుకొనక ..." (రోమా 12:3). మనం దేనికిని పనికిరానివారమని తలంచుకోమని పౌలు చెప్పడంలేదు లేక మనలను గూర్చి తక్కువ అభిప్రాయం కలిగియుండాలని చెప్పడంలేదు. మనకు గొప్ప విలువ ఉందని మనం నమ్మాలి. ఎందుకు? మన వ్యక్తిగత సాధనాలను బట్టికాదు, కాని ఈ క్రింది వాస్తవాలనుబట్టి: దేవుడు మనలను నిర్మించాడు, దేవుడు మనలను ప్రేమిస్తున్నాడు, క్రీస్తు మనకొరకు చనిపోయాడు.

పైగా, "నేను ఏమియు చేయలేను. నేను ప్రసంగించలేను; నేడు పాటలు నడిపించలేను; నేను బైబిలు క్లాసు చెప్పలేను" అనడంలో ఏదో ప్రత్యేకమైన పరిశుద్ధత ఉందని పౌలు అనడంలేదు. "నేను ఏదో కొంత చేయగలను, నేను పాటలు నడిపించగలను; నేను ప్రసంగించగలను; నేను బైబిల్లు క్లాసులో ఉపదేశించగలను" అనడంలో గర్వమో, అహంబావమో, దుష్టత్వమో ఉందని పౌలు భావం కాదు. మనలను మనం ఎంచుకొనతగినదానికంటె ఎక్కువగా ఎంచుకొనవద్దని పౌలు అన్నాడు. మన సామర్థ్యంమీద బహు ఎక్కువైన అభిప్రాయమో, మన ప్రాముఖ్యతను అతిశయోక్తిగా చెప్పుకొనడమో కలిగియుండకూడదు. "నేను పాటలు నడిపించగలను," లేదా "నేను మంచి పాటలను నడిపించేవాడను" అనుకొనడంలో తప్పులేదు. కాని "నేను

ఈ దేశంలోనే అతి శ్రేష్ఠమైన పాటలు నడిపించేవాడిని" అనుకొనడం తన్ను గూర్చి తాను అధికంగా ఎంచుకొనడమే ఔతుంది. దీని విషయమై గుర్తుంచుకొనవలసిన ప్రాముఖ్యమైన విషయమేమంటే, మనకు ఏ వరములున్నా అవి దేవునినుండి కలిగినవే; మనకు కలిగియున్న ఆ వరములకు ఆయన స్తుతి పాత్రుడైయున్నాడు.

మనలను గూర్చి మనం గొప్పగా ఆలోచించుకునే దానికి బదులు, మనం స్వస్థబుద్ధిగలిగి లేక తీక్షణంగా ఆలోచించవలసియుంటుంది. మనలను మనం శ్రద్ధగా అంచనా వేసికోవాలి. దేవుడు మనకు ఏ వరములు ప్రసాదించాడో మంచి యోచనతో తీర్మానించుకోవాలి. ఈ వరములను గూర్చి పలువిషయములు విదితమైయున్నాయి.

**ప్రతి వరము దేవునినుండి వచ్చునదే**

ఎఫెసీయులకు 4:11లో, ఈ వరములు పరిశుద్ధాత్మ యొక్క అద్భుత వరములా, లేక మన వారసత్వం, పరిసరం, తర్ఫీతువలన దేవుడు సహజముగా యిచ్చే వరాలా? లేక కొన్ని అద్భుతమైనవి, కొన్ని "సహజమైనవా." ఎలాటి వరములు అనే చర్చలో ఒకడు ఏ ధోరణిని అవలంభించినా, ఒకటి మాత్రం సత్యం: అవన్నీ దేవుని యొద్దనుండి వచ్చినవే.

**మనకు వ్యత్యాసమైన వరాలున్నాయి**

పౌలు యిలా అంటున్నాడు: "ఒక్క శరీరములో అనేక అవయవములుండినను, ఈ అవయవములన్నిటికి ఒక్కటే పని యేలాగు ఉండదో ..." (రోమా 12:4). పౌలుచే ఏడు వరాలు ప్రత్యేకించి చెప్పబడ్డాయి: (1) *ప్రవచనం.* ప్రవక్త దేవుని పక్షంగా మాట్లాడేవాడు; అతడు దేవుని చిత్తాన్ని ప్రకటించువాడు, అది విశ్వాసులకేగాని అవిశ్వాసులకేగాని (అతని పని ప్రకటించడమే). (2) *పరిచర్య.* కొందరు యితరులకు సేవ చేయడంలో మనస్సు కలిగియుంటారు మరియు ఉద్దేశం కలిగియుంటారు. (3) *ఉపదేశించుట.* ఉపదేశించువాడు దేవుని చిత్తాన్ని వివరించువాడు, గూఢమైన వాటికి అర్థం చెప్పువాడు. (4) *హెచ్చరించుట.* దేవుని చిత్తం చేసేలాగున విశ్వాసులనేమి అవిశ్వాసులనేమి ప్రోత్సహించువాడు లేక హెచ్చరించుటలో వరము గలవాడు. (5) *పంచిపెట్టుట.* ఇవ్వడంలో కొందరు వరము కలిగియుంటారు. డబ్బు ఎక్కువగా యిచ్చునట్లు సంపాదించుటలోకూడా చేతైనవారు. (6) *నాయకత్వం.* పైవిచారణ చేయు వాడు. సహాయము యిచ్చువాడని RSVలో తర్జుమా చేయబడినా, KJVలో ఉన్నట్టు "he that ruleth" [ఏలువాడు] NIV లేక NEBలో "నాయకత్వం." (7) *కరుణించువాడు.* కొందరు యితరుల అక్కర విషయంలో తలాంతు కలిగి స్వభావసిద్ధంగా యితరుల అక్కరలు తీర్చబడడానికి సహాయపడగలరు.

దేవుడు మనకు ప్రసాదించిన వరములన్నీ యివే కావు. మనమేమైయున్నామో అదంతా దేవునినుండి కలిగిందే. ఇంతకు పాయింటేమంటే, మనకు వ్యాత్యాసమైన వరములున్నాయి. ఏ ఒక్కనిని మనవలె ఉండాలని ఎదురుచూడకూడదు సరిగదా, యితరులవలె ఉండాలని ఎదురుచూడకూడదు. వారి వరములనుబట్టి ఇతరులను

మనం చిన్న చూపుచూడకూడదు లేక అల్పమైన వరములని మనం తలంచే వరములు మనకున్నందుకు మనము అధికులమని తలంచకూడదు.

**హృదయపూర్వకంగా మనం మనకున్న వరాలను వాడాలి**

రోమా 12:6-8లో నొక్కి చెప్పబడింది: "మన కనుగ్రహింపబడిన కృప చొప్పున వెవ్వేరు కృపావరములు కలిగినవారమైయున్నాము గనుక ... విశ్వాస పరిమాణము చొప్పున ... సంతోషముతో పని జరిగింపవలెను." ఈ [ఐడియా] అంతటనున్నదిగాని, పంచిపెట్టువాడు శుద్ధ మనస్సుతోను, పైవిచారణచేయువాడు జాగ్రత్తతోను [KJV] ఉండవలనని హెచ్చరించబడ్డారు. దేవుడు నీకు ప్రసాదించిన వరమును వ్యర్థముగా పోనియ్యక; ఆయన సేవలో వాటిని శ్రద్ధగా వాడు!

**మనం మనకున్న వరాలను దేవునికిని యితరులకును వాడాలి**

ఎఫెసీయులకు 4:12 ప్రకారం, దేవుడు ప్రసాదించు వరములు "క్రీస్తు శరీరము క్షేమాభివృద్ధి" చెందడానికి ఉపయోగించాలి. 1 పేతురు 4:10, 11 ప్రకారం, మనం పొందిన వరమేదైనా, "యొకనికొకడు ఉపచారము చేయుడి ... వీటన్నిటిలో దేవుడు మహిమపరచబడునట్లు చేయుడి." దేవుడు మనకు ప్రసాదించిన సహజమైన వరములను మనకే సహాయపడునట్లు వాడుకొన్నట్టయితే, మనము వాటిని దుర్వినియోగం చేస్తున్నాం. దేవుడు మనకు ప్రసాదించిన వరాలను యితరులకు ప్రయోజనకరంగాను, సంఘ క్షేమాభివృద్ధి కలిగించుటకుగాను, దేవుడు మహిమపరచబడడానికిగాను ఉపయోగించాలి!

## నిన్ను నీవు యిచ్చివేసికొనడమంటే ప్రేమపూరిత జీవితాన్ని జీవించడంవలన యితరులకు నిన్ను నీవు యిచ్చివేసికొనడమై ఉంది (రోమా 12:9-16)

అన్నీ కాకపోయినా, హెచ్చరికలలో అధిక భాగం "మీ ప్రేమ నిష్కపటమైనదై యుండవలెను" మొదట కావాలని కోరబడిన దానికి సంబంధించినట్టు కన్పిస్తుంది. లోకంలో ఒకడు కనుగొనే దేనినుండియైనా ప్రేమపూరితమైన జీవితం వేరైనదని పౌలు వర్ణిస్తున్నాడు. ఈ క్రింది హెచ్చరికలను గమనించుదాం.

**"ప్రేమ వేషధారణలేనిదై యుండవలెను"**

లోకంలో, ప్రేమ యివ్వబడేది ఎక్కువగా కపటముగాను స్వార్థపరంగాను ఉంటుంది. "నీ స్వప్రయోజనాలను సాధించుకొనడం కొరకు నీవు ప్రజలను ప్రేమించినట్లు నటించు" అని లోకం అంటుంది. "ఏ స్వప్రయోజనంకొరకు కాదు, ప్రేమ క్రైస్తవ మార్గమైయున్నందున, నిష్కపటంగా ప్రజలను ప్రేమించు" అని ప్రభువు అంటున్నారు.

**"చెడ్డదానిని అసహ్యించుకొని; మంచిదానిని హత్తుకొనియుండుడి"**

లోకంలోని ప్రేమ మంచి చెడ్డల మధ్య వ్యత్యాసాన్ని కనుపరచదు. ఒక చెడ్డదానిని

ఒక మంచిదానిగా ప్రేమ చేస్తుందనికూడా కొందరు నమ్ముతారు. దీనికి భిన్నంగా, ఒక చర్య ప్రేమగలదా లేదా అని తెలిసికొనడానికి అది సరియైనదా కాదా అనేదానిమీద తీర్మానించబడుతుందని ప్రభువు మనలను తెలిసికోమని కోరారు. అది దేవుని వాక్య ప్రకారం సరియైనది కాకపోయినట్టయితే, అది ప్రేమగలది కాదు. కీడు చేయుట మాని మేలు చేయుటయందు ప్రేమ ఎల్లప్పుడు అక్కరగలదైయుంటుంది.

**"సహోదర ప్రేమ విషయములో ఒకనియందొకడు అనురాగముగలవారై ఘనత విషయములో ఒకని నొకడు గొప్పగా ఎంచుకొనుడి"**

ఒకనినొకడు అనురాగముతో ట్రీట్ చేయాలి. పరిశుద్ధమైన పోటీపడి ఎవరు ఎక్కువ ప్రేమ చూపుతారో అనే పనియందు ఉండాలని ఈ లేఖన భాగం అంటుంది!

**"ఆసక్తి విషయములో మాంద్యులు కాక, ఆత్మయందు తీవ్రతగలవారై ప్రభువుని సేవించుడి"**

సహోదరుల కొరకైన ప్రేమ దేవుని ప్రేమతో సన్నిహితంగా కలపబడియుంటుంది. మనం ప్రభువును సేవింపకుంటే, మనం యితరులను ప్రేమించవలసినంతగా ప్రేమించం. మరొవైపు, మనం ఆత్మయందు తీవ్రతగలవారమైయుంటే, మనము దయగలవారమైయుండి యితరులను ప్రేమించుటకు ప్రేమింపబడుటకు అనుకూలంగా ఉంటుంది.

**"నిరీక్షణగలవారై సంతోషించుచు, శ్రమయందు ఓర్పుగలవారై, ప్రార్థనయందు పట్టుదల కలిగియుండుడి"**

కష్ట సమయాలకు ఈ వచనం ప్రేమను వర్తింపచేస్తుంది. ఆలాటి సమయాల్లో, మన నిరీక్షణయందు *మనం ఆనందించవలసి* యుంటుంది. అంటే, విషయాలు ఎంత చెడ్డగా మారిపోయినా, మనకుయింకను నిరీక్షణ ఉంటుంది – విషయాలు శ్రేష్ఠంగా ఉండబోయే మరొక జీవితముంది. *మనం ఓర్పుగలవారమైయుండాలి.* మన మార్గంలో ఏలాటి బాధలు వచ్చినా *మనం దేవునికి నమ్మకంగా ఉండాలి.* కష్ట కాలాలగుండా [వెళ్ళుతుండగా] దేవుడు మనకు సహాయం చేస్తాడు. అయితే సహాయం కొరకు మనం ఆయనకు *మానక మొఱ్ఱపెట్టుతూ ఉండాలి.* సంగతులు కఠోరంగా మారినప్పుడు, నిరీక్షణయందు ఆనందిస్తూ, నీ విశ్వాసమందు నిలకడగా ఉండు, ప్రార్థనయందు మానక దేవుని వైపు తిరుగు.

**"పరిశుద్ధుల అవసరములలో పాలుపొందుచు, శ్రద్ధగా ఆతిథ్యము ఇచ్చుచుండుడి"**

సంఘంలో వారిని మనం ప్రేమించునప్పుడు, వారి అవసరతలు తీర్చ ప్రయత్నిస్తాం. వారి విడుదలకు మనం ధారాళంగా యివ్వాలి. "ఆతిథ్యం" కూడా మనం చేస్తూ ఉండాలి. మొదటి శతాబ్దపు సంఘంలో అతిథ్యమంటే ఆదివారం భోజనానికి కొందరు క్రైస్తవులను పిలవడం కాదు. అది యితరులకు మేలుచేసే విధానమైయుంది. ఆతిథ్యం చేసేవారిగా

ఉండడానికి మన బాధ్యత యింకను మన స్నేహితులుకానివారికి సహాయం చేయడం, మన సాంఘీక – ఆర్థిక వర్గానికి చెందినవారు కావలసిన అవసరమే లేదు, మన కంటెను పేదలైన వారుగా భావింపబడినవారికి సహ.

**"మిమ్మును హింసించువారిని దీవించుడి; దీవించుడిగాని శపింపవద్దు"**

తన్ను హింసించువారి పట్లకూడా క్రైసవునిది ప్రేమ మార్గమే; వారిని శపించేదానికి బదులు అతడు వారిని దీవిస్తాడు! లోకంలో ఈలాటి ప్రవర్తనను నీవు కనుగొన లేవు; లోకంలో ఉన్నవారు యితరులను గాయపరచ వీలుంటుంది. అలా కాకపోతే, హింసను వారు హింసతో ఎదుర్కొంటారు. అంతగా కాకపోతే, తమ్మును శపించినవారిని వారు శపించుతారు. దీనికి భిన్నంగా, క్రైస్తవుడు యితరులను గాయపరచడంనుండి ప్రతీకారం చేయుటనుండి తొలగి యితరుల హింసను అతడు కనీసం శపింపను యిష్టపడడు.

**"సంతోషించువారితో సంతోషించుడి ఏడ్చువారితో ఏడువుడి"**

క్రైస్తవ ప్రేమకున్న ఒక లక్షణం empathy - యితరులతో ఫీలయ్యే సామర్థ్యం. ఇతరులు ఏడ్చేటప్పుడు క్రైస్తవుడు వారి దుఃఖాన్ని పంచుకొని అతడు వారితోకూడా ఏడుస్తాడు. ఈ వచనంలోని మరియొక భాగము లోబడుటకు ఎక్కువ కష్టమైనది: "సంతోషించువారితో సంతోషించుడి," ఇతరులు మంచి భాగ్యాన్ని అనుభవించేటప్పుడు, "అది నాకు ఎందుకు సంభవించకూడదు. అతడు ఎంతగా పొందదగినవాడో నేనును అంతగా పొందదగినవాడనే" అని ఆలోచించకుండ ఉండడం చిన్న పని కాదు. మనం సంతోషించువారితో నిజంగానే సంతోషించాలంటే, అసూయను తొలిగించుకోవాలి.

**"ఒకనితో నొకడు మనస్సు కలిసి యుండుడి; హెచ్చువాటియందు మనస్సుంచక తగ్గువాటియందు ఆసక్తులైయుండుడి"**

చివరిగా ప్రేమ కావాలని కోరుకునేది సమస్త మనుష్యులను ప్రేమించడం – జీవితంలో వారి స్థితిగతి ఎట్టిదైనా. పేదలు సాధారణంగా తృణీకరింపబడతారు, మోటుగా వాడబడతారు, లోకంచే చులకనగా చూడబడతారు, దేవుని ప్రజలు అలా చూడరు. ధనవంతులనేమి, పేదవారినేమి, గొప్పవారినేమి, సమస్త మనుష్యులను వారు ప్రేమిస్తారు.

## నిన్ను నీవు యిచ్చివేసికోమంటే నీ శత్రువులకు మేలు చేయడం ద్వారా నిన్ను నీవు వారికి యిచ్చుకొనుట (రోమా 12:17-21)

"నీకుచేసే తరుణం వారికి రాకముందే నీవు వారికి చేయుము" లేక "వారు నీకు చేసిన దానిని బట్టి నీవు వారికి చేయుము" అని లోకమంటుంది. ప్రసిద్ధిగాంచిన బంపర్ స్టిక్కర్ యిలా అంది: "నేను కోపపడను; నేను సమానం చేస్తాను." దీనికి భిన్నంగా, హింసకు ఎలా బదులివ్వాలో పౌలు మనకు తెలుపుతున్నాడు.

మొదటిగా, "శక్యమైతే మీ చేతనైనంతమట్టుకు సమస్త మనుష్యులతో

సమాధానముగా ఉండుడి" (రోమా 12:18).

సాధ్యమైతే ఈ క్రింది వాటిని మనం చేయవలసియుంటుంది: (1) కీడుకు ప్రతి కీడు చేయక, దానికి మారుగా, మనుష్యులందరి దృష్టికి యోగ్యమైనవాటిని గూర్చి ఆలోచన కలిగియుండుడి. (2) మీకు మీరే పగతీర్చుకొనకుడి. మనకు జరిగించిన కార్యము కొన్నిసార్లు పగతీర్చుకొనవలసినదిగా ఉంటుంది; నేరస్థుడు శిక్షింపబడవలసియుంటాడు. అయితే పగతీర్చుకొనడం మన పనిగా తలంచకూడదు. పగతీర్చేది దేవుని పని! (3) నీ శత్రువులకు మేలుచేయు – "నీ శత్రువు ఆకలి గొనియుంటే అతనికి భోజనము పెట్టుము; దప్పిగొనియుంటే దాహమిమ్ము." ఎందుకు? ఆలాగు చేయుటవలన అతని తలమీద నిప్పులు కుప్పగా పోయుదువు అని ఈ లేఖన భాగం అన్నా, శత్రువులకు మేలుచేయడంలో గల హేతువదికాదు. అయితే కీడును మేలుచే జయించే మార్గం యిదే. ఎవరైన మనకు కీడుచేసినట్టయితే, మనం వారికి కీడునే చేసినప్పుడు, వానివలె మనమును చెడ్డవారమైయుంటాం. దానికి బదులు మనం మేలుచేసినట్టయితే, మన మంచితనం వారి కీడుపై జయమొందినట్టు కనుపరచుతాం.

ప్రభువు సంఘంలోని దంపతులను గూర్చి నేను చదివాను. వయస్సులో ఉన్న కుమారుని ఒక త్రాగుబోతు డ్రైవరువలన చంపబడ్డాడు. మొదటవారు కష్టంగానే ఉన్నారు. కాని కడకు, లేఖనాలకు లోబడ ప్రయత్నించి, తమ కుమారుని చంపినవానిని స్నేహం చేసికొని, వానికి బ్రదుకు దెరువును కల్పించారు. అది చేయడం కష్టమా? అవన్నీ అసాధ్యమా? కాదు! మనం మన శత్రువులకు కీడుకు ప్రతిగా మేలు చేయునట్లు యిచ్చుకొనినప్పుడు, మనలను మనము దేవునికి అప్పగించుకున్నట్టు లోకము వెంటనే గుర్తిస్తుంది.

## ముగింపు

నిన్ను నీవు యిచ్చివేసికొనడానికి యిష్టపడకున్నావా? ఆలాగైనట్టయితే, ప్రభువైన యేసు మాటవిను: "ఎవడైనను నన్ను వెంబడింపగోరినయెడల, తన్నుతాను ఉపేక్షించుకొని, తన సిలువనెత్తికొని నన్ను వెంబడింపవలెను. తన ప్రాణమును రక్షించుకొనగోరువాడు దాని పోగొట్టుకొనును; నా నిమిత్తము తన ప్రాణమును పోగొట్టుకొనువాడు దాని దక్కించుకొనును" (మత్తయి 16:24, 25). నీ ప్రాణమును స్వార్థంగా చేపట్టిన యెడల, నీవు వాస్తవానికి పోగొట్టుకొంటున్నావ్. నిన్ను నీవు యిచ్చివేసికొనడంవలన నీవు వాస్తవంగా నిజ జీవితాన్ని, సమృద్ధియైన జీవాన్ని, నిత్య జీవాన్ని నీవు కనుగొనగలవు.